

అన్యాయమే చట్టమైనపుడు
ఎదురించడమే నీ బాధ్యత కావాలి.
- చే గువేరా

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 34 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 14-03-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


జనసేన — జై జనసేన


## మనం పిడికిలి బిగించి పోరాడితే దశాబ్దాల అనుభవం పారిపోవాలి. అవినీతిపరులు బెదిరిపోవాలి, సరికొత్త రాజకీయ వ్యవస్థ ఏర్పడాలి.



సమాజంలో మార్పుకై కలలు కని, అన్యాయాలను, దౌర్జన్యాల నుంచి ఈ ప్రజలను రక్షించాలని కాంక్షించి, నిరంతరం ప్రజా శ్రేయస్సుకై, మార్పు కోసమై “ **జనసేన పార్టీ** ” ని స్థాపించి, ప్రజలకు అండదండగా నిలుస్తూ, అధికారం చేపట్టేందుకు జనసైనికులు, వీరమహిళలు తోడు ఉండేలా కోరుకుంటూ 7వ సంవత్సర పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

- రాహుల్ సాగర్

మండల అధికార ప్రతినిధి, ఎమ్మిగనూరు నియోజకవర్గం



# " జనసేనపార్టీ సిద్ధాంతాలు "




## సంపాదకీయం

సామాజిక రుగ్మతలతో పోరాడాలనుకునే ఒక ప్రణాళిక, ఆ ప్రణాళికను నెరవేర్చే తీరులో జరిగే అలసట, వాటి సమూల ప్రక్షాళనను చేపట్టడంలో ఉండే దీక్ష, ఒక రాజకీయ పార్టీకి అపాదించగలమా అనే భావన కలిగినప్పుడు మనసు ఎంత నిరుత్సాహ పడుతోందో అవగాహన ఉన్న ప్రతీ వ్యక్తికి తెలుస్తుంది. ఉద్దేశ్యం వెనుకగల సంకల్పం ఎంత బలమైనదై ఉండాలో కూడా లోతులలోకి వెళ్ళి ఒకసారి మనల్ని మనం విమర్శించుకుంటే తెలుస్తుంది. ఎన్నో రాజకీయ పార్టీల ఉనికి పోరులో సిద్ధాంతాలు ఆటకెక్కి పోతున్న ఈ రోజుల్లో సిద్ధాంతమే ముఖ్యం, గెలుపు సిద్ధాంతానికే గాని పార్టీకి కాదనే భావజాలం కలిగిన పార్టీ ఏదైనా ఉందా అంటే చెప్పగలరా ఎవరైనా..!!?? మరొకరు చెప్పినా ఒప్పుకోగలరా..??ఎందుకంటే పూర్తిగా రాజకీయ విధానాలను చూసిన పౌరుడు నమ్మడం మానేసి తనకి లబ్ధి చేకూరే విధంగా ఏ పార్టీ ఉంది అనే కోణంలో ఆలోచించి పూర్తిగా దేశ, రాష్ట్రాల క్షేమాన్ని తుంగలోతొక్కి భవిష్యత్తు తరాల వారి స్వాతంత్ర మూలాలను పణంగా పెట్టి ఒక నిర్లిప్త ధోరణిలో ఆశ వదులుకుని బ్రతుకుతున్నాడు. ఈ ప్రమాదకరమైన అంశం ఆలోచించే పౌరులు ఎంత మేరకు సమాజం కోసం ప్రతిఘటిస్తున్నారనేది ఆలోచించాల్సిన విషయం.

ఇంతటి ప్రమాదకరమైన స్థితిలోనికి నెట్టి వేయడానికి బలమైన కారణాలు : కులం, మతం, సాంప్రదాయాలు, భాష సంస్కృతి పట్ల అవగాహనా లోపం, జాతీయత, ప్రాంతీయతల మధ్య జరిగే సంఘర్షణ, అవినీతి, పర్యావరణంపై చిన్న చూపు.

పైన పేర్కొన్న ఈ ఏడు విషయాలు వ్యక్తిని గొప్ప వ్యవస్థలో మనగలిగే శక్తిగా తీర్చిదిద్దుతాయనే విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించాలి. వీటిపై పాలకుల తీరే నేటి భవిత అని ప్రతీ పౌరుడూ గుర్తిస్తే సమాజం ఉన్నతమైన స్థానానికి వెళ్ళే దారి దొరుకుతుంది. పర్యావరణాన్ని పాడుచేసి, అవినీతితో దేశ సంపదను బొక్కేస్తూ, ప్రాంతీయతల మధ్య చిచ్చులో చలికాచుకుని జాతీయతను విస్మరించి భాష సంస్కృతి సాంప్రదాయాలను భేఖాతరు చేసి వాటి మూలాల్లో ఉండే క్రమశిక్షణను విడిచిపెట్టి మతం నీడలో కులం మత్తులో ఉండిపోతున్న పౌరుడు ఎప్పటికి కళ్ళు తెరుచుకొని ఈ జాతి కోల్పోయేదేమిటో ఎప్పుడు గ్రహిస్తాడు..?? వాటి ఉనికిని పరిచయం చేసే వాడికి ఎప్పుడు మద్దతు ప్రకటిస్తాడు..??

సాంప్రదాయ పునాదులే మన దేశాన్ని ప్రపంచ దేశాలలో విభిన్నంగా చూపిస్తూ గౌరవ మర్యాదలకు ఆలవాలమే దేశ విశిష్టతను చాటుతోంది. వాటిని విస్మరించి పాశ్చాత్య సంస్కృతి మోజులో శల్యపరీక్షను విడిచిపెట్టి ఇప్పుడు జరుగుతున్న నూతన పోకడలు మన పునాదులకే పరీక్ష పెడుతున్నాయి. సాంప్రదాయంలో ఇమిడి ఉన్న లోతైన ధర్మగుణం విధానాలు, స్వేచ్ఛా, సౌభ్రాతృత్వం కలగలిసిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని మనమే చేతులారా నాశనం చేసుకుంటూ, వ్యక్తి జీవనశైలి వ్యవస్థ జీవనశైలికి దర్పణం అని చెప్పే అర్థవంతమైన విషయంగా సమాజానికి చూపలేకపోతున్నాం.

ఎదుటి వ్యక్తి ఆచారాన్ని అందులో నున్న నిగూఢాన్ని గ్రహించలేని స్థితిలో మన జాతి ఉందంటే ఏ సంస్కృతి మూలాలతో అలరారే ఖజానాను విస్మరించి చిందులు వేస్తుందో, అందులో దొరికే మానసిక వికాసమేమిటో ఇప్పటి తరం వారు ప్రశ్నించుకోవాలి. వ్యక్తి అంటే వ్యవస్థలో భాగమే, నీవు అలవరుచుకున్న విధానాలే నిన్ను ఉన్నత స్థితికి తీసుకువెళ్తాయి.. నీ వ్యక్తిగత విషయంగా పరిగణించే ఏ విషయమైనా సమాజంలో ఏ ఒక్కరికీ హాని తలపెట్టేది కానిదైతే చాలు.. దాని వలన భవిష్యత్తులో నువ్వు ఎదుర్కొనే సమస్యలకు నువ్వే జవాబు చెప్పుకోలేని పరిస్థితి రాకుండా ఉంటే చాలు.

### " కులాలను కలిపే ఆలోచనా విధానం.."

ప్రకృతి శక్తులకు కులం లేదు కానీ వాటి మీద ఆధారపడి బ్రతికే మనిషి అశాశ్వతమైన తన ఉనికికి కులం ఆపాదించుకున్నది ఒకరిపై ఒకరు ఆధారపడి బ్రతకమని తప్ప ఒకరిపై మరొకరి పెత్తనం చెయ్యమని కాదు. ఇది అలా క్రమేపీ సామాజిక వ్యవస్థ నుండి మనిషి ఆర్థికపరమైన విషయంగా ముడిపడిపోయేసరికి దీని ఉద్దేశ్యంలో వైరుధ్యము సంతరించుకుని ఆ కులం ముసుగులోనే సమాజాన్ని ఒక అస్తవ్యస్తమైన స్థితిలోకి నెట్టివేసింది.

స్వాతంత్ర్యం రాక మునుపు వరకూ ఈ కుల వ్యవస్థలో ఎన్నో రకాలైన ఆర్థిక, మానసిక అంశాలు చాలా వరకూ స్నేహాన్ని, సహృద్భావాన్ని కోల్పోయే పరిస్థితిని తీసుకువచ్చాయి. ఈ పరిస్థితులే నేటికి లేకపోయినా గతం మాత్రమే దృష్టిలో ఉంచుకుని ఎన్నో రకాలైన ప్రత్యేక చట్టాలు, అలా వెనకబడిన వారి సంక్షేమం కోసం ఎన్నో రకాలైన కుల కార్పొరేషనల్ల విధానాలు, రిజర్వేషన్ల కల్పన జరిగింది. కానీ దీని ఉనికి చావులేదు.. ఎందుకంటే ఈ అంశం వారి ఉన్నతి కన్నా వారి ఉనికే ప్రధానంగా మారడమే కారణం. నిజం నిష్టూరమైనా అది ఒప్పుకోక తప్పదు..!

కులం పేరు మీద అన్యాయమవుతున్న జాతి ఏదైనా ఉంటే అది భారతజాతి.., ఎన్నాళ్ళు ఇలా కులానికి ప్రోత్సాహకాలు యిస్తే జీవన విధానం మెరుగు పడుతుంది అనే కోణంలో ఏ ఒక్కరూ ఆలోచించకపోవడం, ఇదే పరిస్థితి రేపు మరొకరికి ఎదురైతే వారు కూడా మేము అణగారిన వారమే అని అంటే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏమీ సమ ధానం చెప్ప లేకపోవడం కూడా జరుగుతుంది. ఆ పరిస్థితిని ఈ రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం పెంచి పోషిస్తున్నారు. కులం నీడలో ఎదగాలనే ఈ సామాజిక కోణంపై ఎంత త్వరగా ఈ చట్టసభలు ఉద్వాసన పలికే నిర్ణయం ప్రకటిస్తే దేశానికి అంత మంచిది. కనీసం ప్రాంతాల వారిగానైనా చేపట్టి దీనికి ముక్కుతాడు వెయ్యకపోతే ఎంతో మంది జ్ఞాన సంపద దేశానికి పనికి రాకుండా పోతుంది.

### "మతాల ప్రస్తావన లేని రాజకీయం.."

దేశం మగ్గిపోతున్న అత్యంత హేయమైన చర్యలలో ఇది మరింత జుగుప్సాకరమైన కోణం. ధర్మాన్ని మించిన మతం ఉందా..?? మానవత్వాన్ని మించిన దైవం ఉందా..?? మతం అంటే మనిషిపై మనిషి చూపాల్సిన మానవత్వం. పరమత సహనమనే మాటను పూర్తిగా విస్మరించిన నేటి సమాజం మతం నీడలో ప్రత్యేకత సంతరించుకోవాలనే మూఢత్వంగా పరిణమించింది.. ఎన్నో శతాబ్ధాల చరిత్ర కలిగిన దేశ హైందవ సంస్కృతి పై కూడా ఈ మత పరమైన మూఢత్వం వీడలేదు.. ఒక మతంలోనే ఎన్నో వర్గాలతో ఎవరికి వారు అన్యాయం చేసుకుంటున్న ఈ ఛాందస విధానాలు, రాజకీయ పార్టీలకు కూడా ఆపాదించే పరిస్థితి వచ్చింది. ఒక పార్టీకి మతం రంగు పూసిన తరువాత మరొక పార్టీ మిగిలిన వారికి వత్తాసు పలికినట్టేనా అని భావించడానికి కూడా వీలులేని స్థితిలోనికి మనిషిని తోసేసింది.. ఇంతా చేర్చి అదే మతం లోని వారికి ఒకరికొకరు సాయపడుతున్నారా అంటే అదీలేదు..!! అక్కడ వ్యక్తి స్వార్థం మరలా తేటతెల్లమవుతుంది.. ఎన్నో దేశాలలో ఒకే మతంలోని వర్గాలకు సఖ్యత లేక నిరంతరం రక్తం పారుతూనే ఉంది. సాటి మనిషిపై మనిషి మానవత్వం ప్రదర్శిస్తే అదే దైవత్వం అని తెలియకుండా సామాజిక స్పృహ చంపేస్తున్నది ఎవరు..?? ఎవరు ఇదంతా చేస్తున్నారు..తరాలు ధర్మం కోసం పోరాడుతూ అలసి పోతుంటే మతం మాత్రం దాని విశృంఖలత్వాన్ని చూపిస్తూ నిశ్చేష్టులని చేస్తుంది.

### " భాషలను గౌరవించే సాంప్రదాయం.. "

ఇక్కడే దేశ సమైగ్రతకు కావాల్సిన వెన్న దొరుకుతుంది. బాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విడిపోయినా మనకి మాండలికాల ద్వారా స్వార్థాన్ని చూపే చాంపల్యం వచ్చేసింది. ప్రతీ మాండలికం భాష ఔన్నత్యాన్ని చూపే సాధనమే. ఇక భాషకి భావమే మూలం..

నీవు పుట్టి పెరిగిన సమాజం నేర్పే నీ భాష, యాసలే నీవు అనుకుంటున్న భావాన్ని అందులో నుడిని గ్రహించగలవు. బలమైన ఆలోచనను చూపించగలవు. అరువు భాష బ్రతికేందుకు ఉపయోగపడుతుందేమో గానీ నీకు నువ్వుగా ఎదిగేందుకు నీ భాషే ఉపయోగపడుతుంది. భాషలపై గౌరవం ఉంటే నీ సాహిత్యం చెప్పే సూక్ష్మం, అది జగతికి నేర్పే ధర్మంపై అవగాహన వస్తుంది. ఏ భాషలోనైనా మనం పాండిత్యం సంపాదించాలన్నా నీ బాషపై నీకు పట్టు ఉండాలి. అదిలేనప్పుడు నీకు తెలిసిన భావన నిన్ను గొప్పగా చిత్రీకరించలేదు.. ఎన్నో రాష్ట్రాలలో భాషకు యిచ్చే ప్రాధాన్యత చూస్తే మన రాష్ట్రం దౌర్భాగ్య స్థితిలో ఉందని చెప్పొచ్చు. పాలకులే భాష యొక్క ప్రాధాన్యతను, దాని విశిష్టతను ప్రజలకు దూరం చేస్తామని పట్టుదలగా ఉంటే ఎవరికి మొర పెట్టుకుని దాని ఉనికికై పోరాడాలి..?? సాహిత్య సౌరభాలను వదిలేస్తున్న నేటితరానికి ఏమని హితభోద చెయాలి..?? వ్యక్తిత్వవికాసాన్ని కాలరాసేసి గొప్పగా బ్రతుకుతున్నామనుకునే అల్పమైన స్థితిలోనికి నెట్టేస్తున్న ఈ పరిస్థితులను ఎలా ఎదిరించాలి..??

### " సంస్కృతులను కాపాడే సమాజం.."

ఆది నుండి మన సంస్కృతి నేర్పిన అంశం "ధర్మం". ఈ సంస్కృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుంది. పాశ్చాత్య పోకడలు వ్యవస్థను నిర్వీర్యం చేస్తాయి అనేకన్నా.. ఆ పోకడలలోని పరిధులు దాటే విశృంఖలత్వం గమనించలేని భారతాన్ని ( మిగతా తరువాయి పేజీలో )

నిర్మించుకుంటే నీ ఉనికికి నువ్వే కొరివి పెడుతుంటే, ఆ అగ్నిలో కుటుంబ వ్యవస్థలు నాశనమవుతుంటే రేపు పురుడు పోసుకున్న వాడి వ్యక్తిత్వానికి ఎవరు ఆసరా అవుతారు.??

మనదేశ సంస్కృతిపై గౌరవమే మనదేశంపై మనం చూపించే నిజమైన గౌరవం. అదే గౌరవాన్ని నువ్వు పొందాలనుకున్నా ఆ సంస్కృతి, సాంప్రదాయాలను నువ్వు విడనాడకుండా రేపటి నీ తరానికి కూడా ఆ ఫలాలను అందిచినప్పుడే నీ కీర్తి స్థిరత్వముగా ప్రకాశిస్తుంది. మనిషి జీవనవిధానం ఎలా నడిస్తే సుఖప్రదం అవుతుందో, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ఏ రకమైన ప్రణాళికలు మన పూర్వికులు రచించారో అవే మన సంస్కృతి సాంప్రదాయాలుగా కొనసాగింపబడాలి, అప్పుడే దేశంలో జరిగే ఎన్నో రకాల నేరాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుంది.

### "ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం.."

ఈ వాదమే ప్రగతికి పునాది. ఈ వాదమే అఖండ భారతావని దేదీప్యమానంగా వెలిగే ఉగాది. ప్రాంతీయత అభివృద్ది అనేది ఆ ప్రాంతం యొక్క భౌగోళికాంశాలు, సహజవనరుల లబ్ధిపైనే సహజంగా ఆధారపడి వుంటుంది. ఇచ్చి పుచ్చుకునే ఈ వ్యవహారమే జాతీయతావాదం. సవతి తల్లి ప్రేమలను ప్రదర్శించకుండా జాతీయవాదాన్ని బలంగా తీసుకువెళ్ళగల నాయకుల పని తీరుతోనే ఈ అంశం ముఖ్య భూమిక పోషిస్తుంది. తద్వారా దేశం సమైఖ్యంగా ఉంటుంది.

### "అవినీతిపై పోరాటం.."

ఏ దేశ ప్రగతైనా ఆ దేశపాలకుల జవాబుదారీతనం పైనే ఆధారపడి వుంటుంది. అవినీతిపై కఠినమైన చర్యలు లేకుంటే మనిషి శ్రమను అప్పనంగా దోచేస్తారు. అవినీతి పెనుభూతమై చట్టం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలకు అవరోధంగా మారి దేశసంపద కొంతమంది చేతుల్లోకి వెళ్ళిపోతుంటే, ఆ మొత్తాన్ని తిరిగి దేశ, రాష్ట్ర ఖజానాలకు మళ్ళించలేనప్పుడు ప్రతి పౌరుడూ కట్టే పన్నులు స్వార్ధపరుల దాహానికి ఆవిరైపోతుంటే తగు చర్యలు లేకుండా న్యాయం కోసం యేళ్ళతరబడి ఎదురుచూపులు చూస్తుంటే సామాన్యుడికి చట్టాలపై విశ్వాసం సన్నగిల్లిపోతుంటే, నిరాశ, నిస్పృహల మధ్య వారు కూడా ఈ అవినీతమయ విధానాలకు వత్తాసు పలుకుతుంటే జరిగే అనర్ధాలకు ఎవరు సమాధానమిస్తారు..??

### " పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి.. "

ఎంతో విశిష్టత కలిగిన పై పదంలో చాలామంది గ్రహించలేని విషయం దాగి ఉంది. ఎదుగుదల అంటే ఏమిటో అవగాహనలేని వారి చేతుల్లో ప్రకృతికి జరుగుతున్న అన్యాయమే మానవాళి తనకు తానుగా మోసం చేసుకుంటూ ప్రకృతి పగకు కారణమవుతున్న విధానం. దీనిని దూరదృష్టి ఉన్నవారు తప్ప సగటు మనిషి అర్ధం చేసుకోలేదు. పర్యావరణం దెబ్బతిన్నప్పుడు జరిగే అనూహ్యమైన మార్పులు మనిషి జీవన విధానంలోనూ, శారీరక, మానసిక అంశాలపై కూడా పెనుప్రభావం చూపుతుంది. ఇప్పటికే సగటు మనిషి ఆయుర్ధాయం 80 సం. నుండి 60 సం.. పడిపోయింది. అదీ కూడా 30..40 పదుల వయసులోనే మందులతో జీవనాన్ని సాగించవలసిన దుస్థితి వచ్చింది. వీటికి కారణం పర్యావరణంలోని అసమతుల్యతే కారణం. నదీ జలాలు దోసిలితో తీసుకుని తాగలేని స్థితికి వాటిని మనం నాశనం చేశామంటే మనకన్నా మూర్ఖుడు ఎవరుంటారు! ఏ ప్రాణీ పర్యావరణాన్ని పాడుచేసి తన ఉనికి నిలుపుకోవడం లేదు కదా..?? అభివృద్ధి అంటే కాంక్రీట్ అరణ్యాలు కాదు. అభివృద్ధి అంటే పీల్చే గాలిలో, త్రాగే నీటిలో, తినే ఆహారంలో జీవితానికి అందించే ప్రాణదాత. ఈ పరిస్థితిని గుర్తించి ఎప్పటికి ఈ మొద్దునిద్రను వదులుతామో ఎవరికీ అర్ధం కాని స్థితి.!! తన గొప్పకు సమస్త జీవకోటి ప్రాణాలను పణంగా పెడుతున్న మనిషి ఈ ప్రకృతిని ఆరాధించడం ఎప్పుడు మొదలుపెడతాడు.. ఇప్పటికే ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఈ పర్యావరణ అసమతుల్యత ఎన్నో రకాలైన అతివృష్టి, అనావృష్టి సంకేతాలను తెలియజేస్తూనే వుంది. వీటిని ఎదుర్కొనే ప్రణాళికలు పాలకులు చేపట్టకపోతే మనిషి తనకుతానే వారి పాలకుల మూలంగా కొరివి పెట్టుకున్నవాడవుతాడు.

ఇక్కడ చెప్పిన 7 అంశాలు మనిషి బాగు కోసం, ఒక ప్రణాళికా బద్ధమైన జీవన విధానంతో నేటి ప్రగతికి దారులు వేసే మానవత్వ ఛాయలు, సంస్కృతి సాహిత్యాల మేళవింపుతో ఒనగూరే మనోవికాసం, ఆర్ధిక పరమైన అంశాలతో నలిగిపోయే మనిషికి ధర్మంగా అందించవలసిన రక్షణ.

వీటన్నిటిని ఒక సిద్ధాంతంగా ఎంచుకున్న జనసేనపార్టీ లోతును గ్రహించడంలో, దేశ, రాష్ట్ర అవసరాలు మానవీయ కోణాలకు మద్దతు యిచ్చేందుకు మదనపడుతున్నారనే వేదన నాలోనే కాక చాలా మందికి బాధగానే ఉంది.! ఎందుకు మనం వ్యవస్థలో ఒక వ్యక్తినే అందలమెక్కించాలని చూస్తున్నాం మన ఆలోచనను ఎందుకు చంపేసు కుంటున్నాం..!! మనం కోరిన తీరుగా మార్పు కోసం ముందుకు వచ్చిన వాడి పనితీరు బాగుండకపోతే మరలా మనదగ్గరే ఉన్న అస్త్రంతో గుణపాఠం చెప్పొచ్చు కదా.!!?? కులం, మతం, ప్రాంతం అని అందరికీ అన్యాయం చేసుకునే ఈ నిర్లిప్తమైన ధోరణికి మీ ఆలోచనా శక్తి ఉపయోగపడకపోతే జరిగే అనర్ధాలు కళ్ళముందు కనబడుతున్నా ఎందుకు మీకు మనసు అంగీకరించడంలేదు.

విజ్ఞులు ఆలోచించండి.. సిద్ధాంతాలే ప్రామాణికంగా సాగే ఒక సదావకాశానికి మీరు చేయందించండి. ఒక్క అవకాశం యిచ్చి మీలో ఉన్న సామాజిక న్యాయానికి వెతుకుతున్న ఆర్ధ్రతకు బాసట చేయండి, ఆదరించండి.

"సిద్ధాంతానికే నా మద్దతు..
వ్యక్తిత్వానికే పూజ"

నిన్ను నువ్వు తెలుసుకోవడంలో సగం విజయం
నీ ఆచరణలో అప్రమత్తత మిగిలిన విజయం.

By
భాను శ్రీమేఘన
ట్విట్టర్ ఐడి : @ravikranthi9273

# పది ప్రశ్నలు – వాటి జవాబులు



ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోవాలని కోరుకుంటున్న ఉద్యమ రోజులవి. చాలా వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కావాలని కోరుకుంటున్నా అప్పటి కేంద్ర ప్రభుత్వాలు తమ స్వలాభం కోసం వేరు చేశాయి. చాలా మంది విడిపోయినందుకు బాధపడలేదు, అప్పటి ప్రభుత్వాలు విభజించిన తీరు నచ్చలేదు. ఆ బాధపడిన వారిలో పవన్ కళ్యాణ్ కూడా ఒకరు. అప్పటి వరకూ సాఫీగా సినిమాలు చేస్తూ చేతి నిండా డబ్బు సంపాదిస్తూ పదిమందికి పంచుతున్న వైభవం తనది. కానీ నా ప్రజలను ఈ మహమ్మారి నుంచి రక్షించుకోవాలని 2014 మార్చి 14 రోజున అనూహ్యంగా " జనసేన " పార్టీ స్థాపించాడు. అన్నదమ్ముల్లాగా విడిపోయిన ఆంధ్రప్రదేశ్ అప్పుల్లోనూ, తెలంగాణ లాభాల్లోనూ ఉంది. అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, లోటు బడ్జెట్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కు ఒక సరైనా, అనుభవం ఉన్న నాయకత్వం అవసరం అని అనుకోని అప్పటి 2014 ఎన్నికల్లో పోటీ చేయకుండా అప్పటికే ముఖ్యమంత్రిగా చేసిన అతనికి సహాకారం అందించడం ముఖ్యం అనుకున్నాడు. ఒక వైపు పిన్న వయసు గల మాజీ ముఖ్యమంత్రి కొడుకు, మరొక వైపు అప్పటికే ముఖ్యమంత్రిగా అనుభవం ఉండి అభివృద్ధిని చూపించిన నాయకుడు ఒక వైపు. పవన్ కళ్యాణ్ కు తెలుసు ఇద్దరూ కూడా స్వార్థపరులే అని.. కానీ తాను ఈ విధంగా బేరీజు వేసుకొని గుడ్డి కన్నా మెల్ల మేలు అనుకోని అనుభవం ఉన్న నాయకుడికి ప్రత్యక్షంగా సహాకారం అందించాడు. అతనిని సింహాసనం మీద కూర్చోబెట్టాడు. ప్రతిఫలంగా ఏ పదవి ఆశించనేలేదూ... ఆ పార్టీ ఇచ్చిన హామీలకు నేను కూడా బాధ్యత అన్నాడు కానీ, చాలా వరకూ ఆ పార్టీ హామీలు నెరవేర్చక పోయేసరికి వారి మీద కూడా ప్రత్యక్షంగా పోరాటం సాగించాడు. కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని సైతం ఎదురించాడు. తాను గెలిపించిన నాయకులు విచ్చలవిడిగా అవినీతి, నేరారోపణలు పెరిగాయి. ప్రతిఫలంగా ప్రజలలో కూడా పవన్ కళ్యాణ్ అంటే కాస్తా వ్యతిరేఖ ముద్ర వేసుకున్నాడు.

2019 ఎన్నికలు రానే వచ్చాయి. ఈసారి తను ప్రత్యక్షంగా ఎన్నికల బరిలో నిలబడ్డాడు. తాను కూడా రెండు చోట్లా పోటీ చేశాడు. ఈసారి సిపియం, సిపిఐ, బీయస్పీ పార్టీలతో పొత్తు కుదుర్చుకున్నాడు. జనసేన తరుపున కండెక్టర్ కొడుకికి, కాయగూరలు అమ్మే మహిళ, విద్యార్థి నాయకుడు, ఒక రైతు, ఒక టీచర్, ఒక అధికారి... ఇలా మధ్య, దిగువ తరగతి కుటుంబాలకు ఎమ్మెల్యే, యంపీ సీట్లను ఇచ్చి అభ్యర్థులను నిలబెట్టాడు. ఫలితం శూన్యం... అధినేత రెండు చోట్ల ఓడిపోయాడు. కేవలం ఒక సీటు మాత్రమే గెలుచుకున్నాడు. కానీ చివరకు ఆ ఒక్క సీటు కూడా ఇపుడు ఉన్న అధికార పార్టీకి దాసోహం అయింది. కానీ ఎక్కడ కూడా పవన్ కళ్యాణ్ బాధపడలేదు.. ఆ వెంటనే ఆ బాధను తేరుకొని మళ్ళీ ప్రజల్లోకి వచ్చాడు. ప్రజల కష్టాలను బయటకు తీశాడు, పోరాడాడు, పోరాడుతూనే ఉన్నాడు. తాను ఎప్పుడూ చెప్పే మాటకే కట్టుబడి ఉన్నాడు... పదవి కోసం కాదు, ప్రజల కష్టాలను తీర్చడానికి వచ్చాను అని చెప్పిన మాటను గుర్తు చేస్తూనే, భారీ ఓటమి చవి చూసిన ప్రజలలోనే పోరాటం చేస్తూ గడుపుతున్నాడు.

పవన్ కళ్యాణ్ రాజకీయంలో వెనుకబడ్డాడు అని చెప్పడానికి ఇవి బలమైన ప్రశ్నలు అయితే వాటికి సమాధానాలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోవడం మరో బలమైన కారణం. ఈ ప్రశ్నలకు సమాధానాలు గ్రౌండ్ లెవల్లో తీసుకుపోయి సరైన రీతిలో వివరిస్తే జనసేన మరింత పుంజుకునే అవకాశం ఉంది.

### ప్రశ్నలు - సమాధానాలు :

1. పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నాడు ?

పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నాడు. కానీ తీసుకున్నది ప్రత్యర్థుల నుంచి కాదు ప్రజల నుంచి 22 లక్షల ఓట్లు ప్యాకేజీగా తీసుకున్నాడు. మీరు చెప్తున్నట్టు మీ దగ్గర సరైనా ఆధారాలు లేవు ప్యాకేజి తీసుకున్నాడు అని చెప్పడానికి. కాబట్టి మీరు అడిగే ప్రశ్నలోనే ఏదో తప్పు ఉంది. సినిమా రంగంలో తానొక అగ్ర నటుడు మరియు అత్యధిక పారితోషికం తీసుకునే వ్యక్తి. తను ఊ.. అంటే దేశంలోని ప్రముఖ యాడ్స్ కంపెనీలు తన ఇంటిముందు క్యూ కడతాయి. తమ యాడ్స్ చేయమని. అయినా మీలో ఎంతమందికి తెలుసు ఒలంపిక్స్ లో రేఖా అనే ప్లేయర్ బాధల్లో ఉన్నపుడు 5 లక్షలు విరాళం, ఉత్తరఖాండ్ లో వరదలు వచ్చినపుడు 20 లక్షలు, హూద్ హూద్ వచ్చినపుడు 50 లక్షలు, సతీష్ అనే బైక్ రేసర్ కు ప్రమాదంలో కాలు పోతే 5 లక్షలు, ఆశ్రమానికి నిరంతరంగా లక్షల రూపాయలు, వికలాంగుల క్రికెట్ టీమ్ కు 35 లక్షలు, చెన్నై వరదలు 2 కోట్లు, కేంద్రీయ సైనిక్ బోర్డుకి 1 కోటి, కరోనా నివారణకు 2 కోట్లు విరాళంగా ఇచ్చాడు. ఇలా మనకు తెలియనివి ఎన్నో ఉన్నాయి.

తాను నటించిన సినిమా నష్టం వస్తే సగభాగం రెమ్యునేషన్ వెనక్కి ఇచ్చేవాడు.ఒక్కోయాడ్ చేస్తేనే వందల కోట్లు ఆర్జించే కెపాసిటీ ఉన్నా, ప్రజల సంరక్షణ కోసం ఆ యాడ్స్ తీయాలనుకోలేదంటే అర్థం చేసుకోవాలి మరి ఆయన వ్యక్తిత్వం. అలాంటప్పుడు ఈ ప్యాకేజీలా గోల ఏంటి ? ప్యాకేజీ తీసుకున్నాడు అని నిరూపించడానికి మీ దగ్గర ఆధారాలు లేవు. అలాంటప్పుడు ఇలాంటి అసంబద్ధత మాటలు మాట్లాడడం మీ అవివేకం అర్థం అవుతుంది.

## 2. పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడు ?

పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల రాష్ట్ర ఆర్థిక వనరులు తగ్గలేదు లేక శాంతి భద్రతలు భంగం కలగలేదు. అయినా భారతీయ రాజ్యాంగం ప్రకారం చట్ట బద్ధంగా ఒక వ్యక్తి ఎన్ని సార్లు అయినా పెళ్లి చేసుకోవచ్చు. అయినా తన వ్యక్తిగత విషయాల గురించి మనకు మాట్లాడే హక్కు లేదు. ఆ ముగ్గురు పెళ్ళాలు రోడ్డు మీదకి వచ్చి నాకు అన్యాయం చేశాడు అన్నపుడు అది పబ్లిక్ ఇష్యూ. అయినా ఎవరికి తెలుసు వారి మధ్య ఎన్ని అంతరంగిక విషయాలు ఉన్నాయో. అయినా అధికారం లేకపోయినా కర్నూలులో సుగాలీ ప్రీతి అనే అమ్మాయి బలాత్కారం చేసి, హత్య చేస్తే గత, ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోకపోతే తన పోరాటమే ఆ కేసుకి ఒక మార్గమం అయింది. చనిపోయినా ఆ ఆడపిల్ల గురించే అంతగా పోరాడినవాడు, బతికున్న ఆడపిల్లల జీవితం నాశనం చేస్తాడని ఎలా అనుకుంటున్నారు. ఇపుడున్న నాయకులు పద్ధతిగా ఒక పెళ్ళాన్ని, అక్రమంగా ఎన్ని గడపలు తొక్కుతూ ఆడవాళ్ళ జీవితాలను నాశనం చేయడం మీకు తెలియదా. అయినా తాను బహిరంగానే చెప్పుకుంటున్నాడు తన వైవాహిక జీవితంలో అనివార్య కారణాల వల్ల పెళ్లిళ్లు చేసుకోవాల్సి వచ్చిందని. అయిననూ మీరు విమర్శించడానికి ఏమి లేదు. తన వ్యక్తిగత విషయాన్ని ఇప్పటికి, మూడు పెళ్లిళ్లు అని మాట్లాడుతున్నావంటే ఖచ్చితంగానువ్వు పవన్ కళ్యాణ్ కు నాలుగో పెళ్ళానివే..

## 3. తన అన్నలాగే పార్టీని అమ్ముకుంటాడు ?

అప్పటి పరిస్థితుల దృష్ట్యా తన అన్న రాజకీయాల్లో బలవంతంగా వచ్చాడు. తన అన్న చాలా మృదుస్వభావి మరియు ఫలితం కోసం తొందరగా ఎదురుచూశాడు. తాను స్వతహాగా రాజకీయాల్లోకి రాలేదు కనుక వచ్చిన సీట్లను నిలబెట్టుకోలేకపోయాడు, ప్రత్యర్థులను ఎదుర్కొనలేక పోయాడు. సామాజిక న్యాయం చేద్దామని వచ్చిన తాను తనమీద వచ్చిన అపనిందలకు బాధపడి సమాజానికే దూరంగా ఉండిపోయాడు. మళ్ళీ తన వృత్తిని సినిమా రంగాన్ని ఎంచుకున్నాడు. ఇక్కడ మనం గమనించాల్సినవిషయంఏంటంటేపవన్కళ్యాణ్ పదవి కోసమే రాజకీయాల్లోకి రాలేదు. అందుకు ఉదాహరణ తన అన్న పార్టీ స్థాపించినపుడు తాను కూడా పాలుపంచుకున్నాడు తప్పా, పదవి కోసం తను ఎప్పుడూ పోటీ చేయలేదు. తనకు సామాజిక స్పృహ ఉంది కాబట్టే తన అన్న వల్ల కాకపోయినా సమాజ భవిష్యత్తు కోసం మళ్ళీ ముందడుగు వేశాడు. తాను ఘోరంగా ఓడిపోయినా, తన అన్నకంటే చాలా తక్కువ మొత్తంలో సీట్లు, ఓట్లు వచ్చినా వెనుకడుగు వేయలేదు. వెంటనే ప్రజల్లోకి వచ్చాడు, సమస్యల మీద పోరాడుతున్నాడు. నా శవాన్ని నలుగురు వచ్చి మోసుకుపోయే వరకూ జనసేన పార్టీని నిలుపుతాను అని బహిరంగ సభల్లో చెప్పిన విషయం తెలిసిందే.

## 4. రాజకీయాలు అంటూ సినిమాలు చేస్తున్నాడు, మోసం చేస్తున్నాడు ?

ఒకానొక సందర్భంలో ఇక మీదట సినిమాలు చేయను అని బహిరంగంగా చెప్పాడు. నిజమే, అపుడు చెప్పాడు ఇపుడు సినిమాలు తీస్తున్నాడు. కానీ మీరు ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏంటంటే ఎన్నికలలో ఓడిపోయాడు, పార్టీని మళ్ళీ శక్తివంతంగా ఏర్పాటు చేసుకొని మళ్ళీ ఎన్నికలకు సిద్ధం అవ్వాలి. మన కుటుంబాన్ని పోషించాలంటేనే బడ్జెట్ వేసుకొని సంసారం సాగిస్తాము. అలాంటిది ఒక రాష్ట్ర పార్టీని నడిపించాలంటే ఆర్థిక వనరులు అవసరం. తాను కూడా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కూడా కాదు. సాధారణంగా ఒక పార్టీకి విరాళాలు వ్యాపారవేత్తల నుంచి అందుతాయి. కానీ జనసేన పార్టీకి అలాంటి ఆర్థిక వనరులు లేవు. అయినా పవన్ కళ్యాణ్ అక్రమ మార్గంలో సంపాదించలేదు. తనకు తెలిసిన వృత్తి ద్వారానే సంపాదించి ప్రభుత్వానికి టాక్స్ లు కడుతూ పార్టీని నడుపుతున్నాడు. ఇదే ప్రశ్న మీరు రాజ్యాంగ పదవి గల ప్రజాప్రతినిధులు తమ పదవి కాకుండా మరొక మార్గం ద్వారం కూడా సంపాదిస్తున్నారు. సక్రమంగానూ మరియు అసక్రమంగానూ.. మరి అలాంటి వారిని ప్రశ్నించలేరు. పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి ఇదొక సాకు.

## 5. గతంలో ఒక పార్టీకి మద్దతు ఇచ్చి మమ్మల్ని మోసం చేశాడు ?

తాను మద్దతు ఇచ్చిన మాట వాస్తవమే. కానీ, తను ఎలాంటి పరిస్థితులలో మద్దతు ఇవ్వాల్సి వచ్చిందో అర్థం చేసుకోలేదు. అపుడే విడిపోయిన ఆంధ్రప్రదేశ్ లోటు బడ్జెట్ లో ఉంది. అప్పటికే రెండు పార్టీలు రాష్ట్రంలో పాతుకుపోయాయి. ఆ ఇద్దరు నాయకులు కూడా స్వార్థ పరులు అని తెలుసు. ఒక నాయకుడేమో అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా పని చేశాడు. మరో నాయకుడు అప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొని కొన్ని నెలలు పాటు జైలు జీవితం గడిపి బెయిలు మీద బయటకు వచ్చిన వ్యక్తి. ఇటువంటి పరిస్థితులలో జనసేన పోటీ చేయడం రాష్ట్రాన్ని మరింత క్షీణించే పరిస్థితుల్లోకి తీసుకెళ్లకూడదు అని అనుకొని పోటీ చేయడం విరమించుకొన్నాడు. ఇపుడు తన ముందు ఒక సవాలు ఏర్పడింది ఎవరికి సపోర్ట్ చేయాలా అని. అనుభవం ఉండి తక్కువ నేరారోపణ, అవినీతి ఉన్న నాయకుడుని (మెల్ల కన్నుగా) అనుకుంటే, అనుభవం లేని మరియు అప్పటికే నేరారోపణలు ఎక్కువగా ఉన్న నాయకుడిని (గుడ్డిగా) చూసుకుంటే.., అప్పటి పరిస్థితుల్లో కాస్తాయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపశమనం కలగాలంటే రెండు కళ్ళు లేక పోయినా పర్వాలేదు మెల్ల కన్ను చాలు అన్నట్టుగా అపుడు ఆ పార్టీకి మద్దతు ఇవ్వాల్సి వచ్చింది.

## 6. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను బలమైన వారిని ప్రకటించలేదు.

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బలమైనా వారు కాదని మీరు ఏ విషయం మీద బేరీజు వేసుకొని చెప్తున్నారో నాకు అర్థం కాలేదు. జనసేన సిద్ధాంతమే యువతను రాజకీయంలో నడిపించాలని, కుటుంబ రాజకీయాలు వద్దనే కదా వారిని నియమించింది. బలగం, డబ్బు ఉంటే బలమైనా నాయకులు కావేచ్చెమో కానీ, జనసేన సిద్ధంతాలు చూసుకుంటే నిలబడిన ప్రతి అభ్యర్థి కూడా బలమైన నాయకుడే. అవకాశం ఇవ్వజూపితే పోయే నాయకులకి కాదు పాతికేళ్ళ రాజకీయ భవిష్యత్తు నిర్దేశించడానికి వచ్చిన వారికి సీట్లు ఇచ్చింది. మీరన్నట్టుగా మీరే చెప్పే బలమైన నాయకులకి సీట్లు ఇస్తే ఇక ఆ పార్టీలకు, జనసేన పార్టీకు తేడా ఏముంటుంది. అలా మీరన్నట్టుగానే ఆ బలమైన నాయకులకే సీట్లు ఇవ్వాలనుకుంటే ఇక జనసేన పార్టీ ఎందుకు? అలా చేయాలనుకుంటే ఇంకా మరెన్నో పార్టీలు ఎందుకు, కొత్తగా జనసేన పార్టీ రావడం ఎందుకు? మీరు గమనించినట్లయితే ఇతర పార్టీలు కుల, మత, కుటుంబ, ధన, బలగం ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు ఇచ్చింది. కానీ జనసేన పార్టీ పాతికేళ్ళ ప్రయాణం చేయగల నాయకులు, నిజాయితీ పరులు, సామాజిక స్పృహ ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు ఇచ్చింది. జనసేన నుంచి తరపున పోటీ చేసిన వారు ఒక సాధారణ మహిళ, ఒక కండెక్టర్ కొడుకు, కాగకూరలు అమ్మే కొడుకు, ఒక దినసరి కూలీ, ఒక విద్యార్థి నాయకుడు, ఒక రైతు, ఒక టీచర్, ఒక అధికారి, పోరాట యోధులు.., ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో వ్యక్తులకి టికెట్లు ఇచ్చిన ఘనత జనసేనదే. మీరు ఇంకో విషయం గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏంటంటే జనసేన నుంచి పోటీ చేసిన వ్యక్తుల మీద ఒక కేసు కూడా లేకపోవడం. దేశంలో ఇలా ఒక కేసు కూడా లేకుండా సంపూర్ణంగా పార్టీ టికెట్లు ఇచ్చిన ఘనత జనసేన అని గర్వంగా చెప్పుకోవచ్చు. అయితే కొన్ని చోట్ల భయభ్రాంతులకు గురవ్వడం వల్ల పోటీ చేయలేకపోయిన బలహీనులకు టికెట్లు ఇచ్చారని చెప్పుకోవచ్చు. ఎన్నికలు జరిగే వరకూ కొంత మంది అభ్యర్థులు తమ నాయకుడిని కూడా ప్రత్యక్షంగా చూడలేదంటే అర్థం చేసుకోవచ్చు ఎలాంటి సాధారణ, మధ్య, దిగువ తరగతి కుటుంబాలకు టికెట్లు ఇచ్చాడో...

## 7. గ్రామీణ ప్రాంతాలలో జనసేన పార్టీని బలోపేతం చేయలేదు ?

గ్రామీణ ప్రాంతాలలో జనసేన పార్టీని బలోపేతం చేయలేకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక ఆలస్యంగా జరగడం, నాయకులు ప్రజల్లోకి వెళ్ళడం చాలా ఆలస్యంగా జరిగింది. అయితే అప్పటికే గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నేపథ్యం గల ఆ రెండు పార్టీలు పాతుకుపోయాయి. ఎటువంటి రాజకీయనేపథ్యం లేనిపార్టీ గ్రామీణ ప్రాంతాలలో కుదురుకోవాలంటే కాస్త సమయం పడుతుంది. కొన్ని ప్రాంతాలలో గొడవలు, ఫ్యాక్షన్, కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల యువత కూడా ధైర్యంగా ముందుకు రాలేకపోయారు. గ్రామీణ ప్రాంతాలలో చాలా వరకూ తన అన్న వచ్చాడు మోసం చేశాడు, అపుడు ఆ పార్టీకి ఓటు వేయమన్నాడు మేము మోసపోవాల్సి వచ్చింది అని మథనపడుతున్న వారికి లోతుగా విశ్లేషణ చేసే యువత కొరత ఏర్పడింది మరియు అనివార్య కారణాల వల్ల ఆ యువత బయటకు రాలేకపోయారు. వచ్చిన వారిని ఇతర పార్టీల వారు భయపెట్టడం చూసాము. చాలా మంది సినిమా అభిమానులు కూడా సినిమా వేరు, రాజకీయం వేరు అంటూ ఓట్లను చీల్చిన సందర్భాలు ఎక్కువే. ( పవన్ కళ్యాణ్ కు ప్రాణం ఇస్తాము ఓటు మాత్రం ఆ నాయకుడికే వేస్తాం) అని చెప్పిన అభిమానులు కూడా సినిమాలు, రాజకీయ గొడవలు అంటూ అక్కడే సమయాన్ని వృధా చేశారు. ఈ ఫ్యాన్స్ వార్ కూడా కాస్త నష్టాన్ని మిగిల్చిందనే చెప్పొచ్చు. గ్రామీణ ప్రాంతాలలో జనసేన మ్యానిఫెస్టో, సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లలేకపోయారు. నిలబడిన అభ్యర్థులు కూడా ఇతర పార్టీ బెదిరింపులకు భయపడి నామినేషన్ దగ్గరే ఆగిపోయి, ప్రచారం కూడా చేయలేకపోయారు.

## 8. నాయకుడే రెండు చోట్లా ఓడిపోయాడు ఇక పార్టీని ఏం నడిపిస్తాడు ?

ఓటమి వచ్చినంత మాత్రాన గమ్యం ఏమి మాయం అయిపోదు. ఒకసారి మనం చరిత్ర పుటల్లోకి వెళ్తే దేశాన్ని ఒంటి చేత్తో నడిపించిన మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కూడా ఒక పార్టీకి అధ్యక్షత వహిస్తూ ఎన్నికలలో ఓడిన సందర్భమూ ఉంది. అంతెందుకు తాను రాసిన రాజ్యాంగం మీద నడుస్తున్న ఎన్నికలు, ఆ రాజ్యాంగ రచయిత శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు కూడా ఎన్నికలలో ఓడిన సంధర్భమూ ఉంది. అంత మాత్రాన వారు రాజకీయాలకు దూరమయ్యారా. ఇలా ఎంతో మంది ఓడినా కూడా తమ సేవలు విస్తృతంగా అందించారు. ఒక నాయకుడి సామాజిక బాధ్యతను ఒక ఓటమితో ముడి పెట్టలేము. చాలా వరకూ ఓటర్లూ డబ్బు, మద్యానికి ఆశపడి ఓటు వేయడం అధిక భాగంలో చూస్తుంటాము. కానీ అందరూ ఓటర్లూ అలాగే ఉంటారు అంటే పొరబాటే. పవన్ కళ్యాణ్ నిలబడిన రెండు చోట్ల కూడా అధిక డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచడం ప్రత్యర్థులకు ఒక విజయావకాశం అయితే, డబ్బులు పంచకుండా, మద్యం పోయకుండా చేయడం జనసేనకు ఓటమితనం. కానీ జనసేన ఎప్పటికీ అలా డబ్బు పంచకుండా మార్పు తీసుకురావాలనే కదా పోరాటం చేస్తున్నది. ఈ పోరాటంలో తను ఓడిపోయి ఉండొచ్చు, కానీ రాజ్యాంగబద్ధంగా ఎపుడో గెలిచేశాడు.

## 9. ఇంటర్మీడియట్ ఫెయిల్, ఆయన మీకు నాయకుడు ?

ఒక నాయకుడి విలువ ఎప్పుడూ కూడా ఆయన చదివిన డిగ్రీలు, మతం మీద ఆధారపడదు. అలా అనుకుంటే చాయ్ అమ్మిన వ్యక్తి ఒక ప్రధాన మంత్రి కాలేడు. ఆయన చదువుకోలేకపోవచ్చు కానీ, కొన్ని లక్షల మందికి స్ఫూర్తి అయ్యాడు. మరి నీ ప్రకారంగా చూసుకుంటే ఎన్నో డిగ్రీలు సంపాదించిన అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని నువ్వు పాటిస్తున్నావా? నిజాయతిగా ఓటు వేయగలుగుతున్నావా? లేక అక్రమంగా గెలిచేనాయకులను ఎదురిస్తున్నావా? చదువుకొన్న వాళ్ళు నీతులు చెప్తే పాటించవు గానీ, చదువుకోలేని వారికి నువ్వు వేదాలు నేర్పిస్తావా? ఈ ప్రశ్న అడిగే ముందు నీ స్థాయి ప్రశ్నించుకో? చదువుకోలేకపోయినా ప్రపంచ అత్యున్నత హార్వర్డ్ యునివర్సిటీ ఆహ్వానం మేరకు అక్కడ ప్రసంగించిన నేత.

**10. తన చుట్టూ ఉన్నవాళ్లే ఆయన్ను నమ్మట్లేదు. వాళ్ళే పార్టీని వదిలేస్తున్నారు ?**

అందరి ఆలోచనా భావాలు ఒకేలా ఉండాలంటే కష్టమే. ఒకప్పుడు ఆయన సాయం కోసం ఎదురుచూశారు. ఇపుడు సాయం తీరాక జారుకుంటున్నారు. ఒక తల్లి నుంచి పుట్టే బిడ్డకు, అ తల్లికే ఒకే భావాలు కలుస్తాయా అంటే ఖచ్చితంగా చెప్పలేము. అలాంటిది భిన్న భావాలు ఉన్న ఒక పార్టీలో కుదురుకోవడం కష్టమే. కానీ, పార్టీ సిద్దంతాలు, భావాలు అర్థం చేసుకున్నా వారే ఆయన వెంట నడుస్తారు. అయినా ఎన్నికల ముందు వచ్చి హడావుడి చేసి పార్టీ సీటు కోసం ఆశపడ్డారు. తీరా రాకపోయేసరికి పోయిన వాళ్ళు కొందరు అయితే, ఇపుడు ఉన్న అధికార పార్టీ ధన, పదవికి లొంగిపోయిన కొందరు. ఈ కష్ట సమాయాలలోనే కదా మన వాళ్ళు ఎవరు, పరాయి వాళ్ళు ఎవరు అనేది తెలిసేది. ఉన్న ఒక్క ఎమ్మెల్యే కూడా పార్టీ సిద్ధాంతాలకు అలవాటు పడలేదు అంటే, జనసేన పార్టీ భావజాలం ఎంత గొప్పగా ఉండాలి. ఉన్న ఒక ఎమ్మెల్యే గురించి ఆలోచించట్లేదు. పాతికేళ్ళ భవిష్యత్తు కోసం ఎదురుచూసే నాయకులను తయారు చేసుకోవడం కోసం ఇలాంటి చీడలను వదిలించుకుంటున్నాడు.

చాలా వరకూ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో ఓడిపోవడానికి ముఖ్య కారణాలు. ఇవి కేవలం విశ్లేషణ మాత్రమే. ఎవ్వరిని నొప్పించడానికి కాదు అని గుర్తించగలరు.

#Written By
నరేష్ సాకే

## 7 వసంతాల ప్రస్థానం

ఆంధ్రప్రదేశ్ జీవిత ఆశయాలకు ఆశలు చిగురించిన రోజుకి నేటికి ఏడేళ్లు..

భావితరాల భవిష్యత్ కోసం మంచి సమాజం కోసం సిద్ధాంతాలు విలువలు అనే కొత్త పదాలను రాజకీయాలకి పరిచయం చేసి, రాజకీయ విలువలు పెంచిన రోజుకి నేటికిఏడేళ్లు

సాధారణంగా తిరుగుతున్న యువతకు తన భావజాలంతో తన వైపు ఆకాంక్షతో చూసి ధైర్యంతో యువత రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రోజుకి నేటికి ఏడేళ్ళు


నీతి న్యాయం ధర్మానికి దారి లేక తనే దారిగా మారి విలువలని వెలుగులుగా చూపించి యువ సమాజాన్ని తన విలువల వెంట నడిపించిన రోజుకి నేటికీ ఏళ్లు

దేశభక్తి సంస్కృతి ఈ ప్రకృతి రక్షణ అనే కొత్త కొత్త విలువైన పదాలు ఒక రాజకీయ పార్టీ నుంచి మొదటిసారి పరిచయమైన రోజుకి నేటికి ఏడేళ్ళు

అవినీతితో మునిగి పోతున్న సమాజానికి జాగృతిని ఇచ్చి జీరో బడ్జెట్ రాజకీయాలకు అర్థం పలికిన రోజుకి నేటికి ఏడేళ్ళు.

#Written By
ప్రశాంత్ పోలాకి, @PrasanthPolaki

# శ్రీ పవన్ కల్యాణ్ గారి రాజకీయ ప్రస్థానం మరియు జనసేన పార్టీ ఆవిర్భావం




**పవన్ కళ్యాణ్ గారు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందు :**

తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశంలో కూడా వివిధ ప్రాంతాల్లో విశేషమైన ప్రజాదరణ ఉన్న నటుల్లో పవన్ కళ్యాణ్ ఒకరు. ప్రజాదరణతో పాటు సామాజిక స్పృహ కూడా ఉన్న అతికొద్ది మంది వ్యక్తుల్లో పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు ముందు వరుసలో ఉంటారు. మొదటినుండి కూడా సినిమా కంటే సమాజం బాగుండాలని తనవంతు భాద్యతలు నిర్వర్తిస్తూ పరితపించే వ్యక్తి శ్రీ పవన్ కల్యాణ్ గారు. సాయం చేస్తే మూడో కంటికి కూడా తెలియకుండా కొన్ని కొన్నిసార్లు తన పరిధికి మించి మరి సాయం చేస్తుంటాడు. ఎన్నో భూరి దానాలు చేసిన, ఆపదలో ఉన్న మరెందరికో తన ఆపన్న హస్తం అందించిన, ఇంకా ఏదో చేయాలన్న అభిలాష శ్రీ పవన్ కల్యాణ్ గారిని నిరంతరం వెంటాడేది. ప్రతిరోజూ వార్తల్లోనూ, దినపత్రికల్లోనూ వివిధ సంఘటనలు చూసి, అవినీతి అక్రమార్కుల వలన సమాజం నరకకూపంగా మారుతుందని భావించి "తన పరిధిలో సమాజనికి వీలైనంత ఎక్కువ చేయాలనే సదుద్దేశంతో 2007 లో " Common Man Protection Force " అనే ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి, అదే రోజున ఒక కోటి రూపాయలు అందులో జమ చేసి, తనతో పాటు తన ఆశేష అభిమానులు, ఆప్తులు, స్నేహితులు దానికి సహకరించి అందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చి, స్వచ్ఛంద సంస్థను సంప్రదించడానికి చిరునామా(అడ్రెస్), ఫోన్ నెంబర్ కూడా ఇచ్చారు. అందుకోసం ప్రత్యేక ఫోన్ నెంబర్లు కూడా తీసుకొని, ఆపదలో అందరికీ సాయంగా ఉండాలని, ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చు అని ఉద్ఘాటించాడు".

సమాజం కోసం పరితపించే శ్రీ పవన్ కల్యాణ్ గారు, తాను స్థాపించిన " Common Man Protection Force " స్వచ్ఛంద ద్వారా ఎక్కువ మందికి చేరువ కాలేకపోతున్నారనే బాధ ఆయనను ఎప్పుడు వేధిస్తూ ఉండేది. దానికి సరైన మార్గం రాజకీయాలే అని భావించారు. అలాంటి సమయంలోనే శ్రీ పవన్ కల్యాణ్ గారి సోదరుడు అయిన శ్రీ చిరంజీవి గారు, ప్రజలకు సేవ చేయాలనే దృక్పధంతో ప్రారంభించిన ప్రజారాజ్యం పార్టీ యువరాజ్యం అధ్యక్షుడిగా భాద్యతలు చేపట్టి అప్పటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం మొత్తం ప్రచారంలో పాల్గొని తన ప్రత్యక్ష రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు శ్రీ పవన్ కల్యాణ్ గారు. ఆ విధంగా తన ప్రత్యక్ష రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. మొదటి నుండి సామాజిక స్పృహ ఎక్కువ ఉండటం చేత, అప్పటి రాజకీయ నాయకుల పాలనకు ఎలాంటి అభివృద్ధి నోచుకోని ప్రాంతాలను, దరిద్రంలో కొట్టుమిట్టాడుతున్న ఎంతోమంది పేద ప్రజలను తన పర్యటనలలో ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. ఆయన ప్రసంగాల్లో కూడా ఆ ఆవేశం, ప్రజలను నాటి దోపిడిదారుల నుండి ఎలాగైనా కాపాడాలి అనే ఆవేదన స్పష్టంగా కనిపించేది. రాష్ట్రమంతా పర్యటించి తన సోదరుడు శ్రీ చిరంజీవి గారి భావజాలాన్ని, ప్రజారాజ్యం పార్టీ యొక్క ఆశయాల్ని ప్రజలకు వివరించేవారు. తన ప్రచారానికి, పార్టీ నుండి కానీ, మరే వ్యక్తి నుండి కానీ ఒక్క రూపాయి తీసుకోకుండా, హైదరాబాద్ లో ఉండే తన స్థలాన్ని (హైటెక్ సిటి దగ్గర గల ప్రాంతంలో) అమ్మి, ఆ అమ్మగా వచ్చిన డబ్బుతో తన పర్యటన చేశారు. తన పరిధి మేరకు ఇతరులకు సాయం చేయాలనుకునే వ్యక్తే కానీ ఇతరుల నుండి ఒక్క రూపాయి కూడా ఆశించని వ్యక్తి శ్రీ పవన్ కల్యాణ్ గారు. ఇది అనేకమార్లు రుజువయ్యింది కూడా. అప్పటి పరిస్థితులు మరియు నిరంతరంగా శ్రీ చిరంజీవి గారిపై, ప్రజారాజ్యం పార్టీపై మీడియా పేపర్ ద్వారా చేసిన దుష్ప్రచారం వలన అనుకున్నంత రీతిలో సీట్లు సాధించలేకపోయింది ప్రజారాజ్యం పార్టీ. ఎటువంటి ప్రలోభాలకు పోకుండా, ఎలాంటి అనుభవం లేని సాధారణ మధ్యతరగతి వ్యక్తులను కూడా రాజకీయాల్లోకి తీసుకొచ్చిన ఘనత శ్రీ చీరంజీవి గారికి దక్కుతుంది.

అప్పటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన స్వర్గీయ YSR గారు, అనుకోని హెలికాప్టర్ ప్రమాదంలో శరీరాన్ని విడిచిపెట్టేయడంతో రాష్ట్రంలో అనుకోని రాజకీయ అనిశ్చితి ఏర్పడింది. కొన్ని అనుకోని సంఘటన వలన శ్రీ చిరంజీవి గారు తన శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం, ఆయన కేంద్రమంత్రి అవ్వడం క్రమంగా జరిగిపోయాయి. ఇంకోపక్క శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు, తన అనుకూల వ్యక్తులతో సిఎం పదవి ఆశించిన అది వీలు కాకపోవడంతో, YSR కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. మరోపక్క అదే సమయంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం ఊపందుకోవడం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటం జరిగింది.

**జనసేన పార్టీ ఆవిర్భావం:**

ఇవన్నీ ప్రత్యక్షంగా చూస్తూ, ఎలాగైనా ఈ వ్యవస్థను తన పరిధి మేరకు వీలైనంత మార్చాలని, 2014 మార్చ్ 14 వ తేదీన "జనసేన" పార్టీకి శ్రీకారం చుట్టారు శ్రీ పవన్ కల్యాణ్ గారు. అప్పటికి ఆంధ్ర ప్రాంతం రాయలసీమ ఉత్తరాంధ్ర కోస్తాంధ్రతో కలిపి మొత్తం 13 జిల్లాలతో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి, ఆర్థికలోటుతో కూరుకొనిపోయింది. జనసేన పార్టీని స్థాపించిన శ్రీ పవన్ కల్యాణ్ గారు, అప్పటికి తన పార్టీ యొక్క వ్యవస్థాగత సంస్థ ఏర్పాటు కాకపోవడంతో, 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-బిజేపి పొత్తుకుకి తన పూర్తి మద్దతును ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడ్డాక, ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాలా నష్టాల్లో ఉందని భావించి "అప్పటికే మంచి రాజకీయ అనుభవం మరియు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ చంద్రబాబు నాయుడు గారు" అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగలరనే పూర్తి విశ్వాస్వంతో టిడిపి-బిజేపి కి తన పూర్తి మద్దతు ప్రకటించి పర్యటించారు. మరోపక్క శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు, రాష్ట్రం విడిపోకముందు కాంగ్రెస్ పార్టీలోని ఉన్న నాయకులందరితో కలసి వైఎస్ఆర్సిపి పార్టీ పేరుతో 2014 సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్ష పోటీకి నిలబడ్డారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-బిజేపి కి మద్దతు తెలిపిన కారణం చేత, రాష్ట్రం మొత్తం టిడిపి, బిజేపి నాయకులతో కలిసి అనేక ర్యాలీల్లోనూ సభల్లోనూ ప్రత్యక్షంగా పాల్గొని టిడిపి-బిజేపి పొత్తు గెలుపు కొరకై తన శాయశక్తుల పోరాడారు శ్రీ పవన్ కల్యాణ్ గారు. అనుకున్నట్లుగానే టిడిపి-బిజేపి పొత్తు 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. తమ విజయానికి కారణమైన శ్రీ పవన్ కల్యాణ్ గారిని ఏదో ఒక పదవి ఇచ్చి, కృతజ్ఞత చూపించుకోవాలని రాష్ట్రంలో చంద్రబాబు గారు, కేంద్రంలో మోడి గారు అడిగారు. దీనిని సున్నితంగా తిరస్కరించి "రాష్ట్ర అభ్యున్నతే తనకు కావాలని, ఎలాంటి పదవులు అవసరం లేదని" తన మనసులోని అభిప్రాయం తెలిపారు శ్రీ పవన్ కల్యాణ్ గారు.

దాదాపు 10 సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చిన శ్రీ చంద్రబాబు నాయుడు గారు మరియు అతని పార్టీలోని నాయకులు అభివృద్ధికి తీలోదకాలిచ్చి రాష్ట్రాన్ని దోచుకోవడం మొదలుపెట్టారు. ఇదంతా గమనిస్తున్న శ్రీ పవన్ కల్యాణ్ గారు, ఎప్పటికప్పుడు చంద్రబాబు గారి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ, సూచనలు చేస్తుండేవారు. ఆయన ఎన్ని చేసిన, టిడిపి వారు "వారిపంథావారిదేఅన్నట్లు" వ్యవహరించేవారు. అప్పటికే రాష్ట్రం విడిపోయి, ఒక ప్రత్యేక రాజధాని అంటూ ఏర్పడకపోవడంతో మరియు టిడిపి ప్రభుత్వంలోని నాయకులు ఉన్న రాష్ట్రాన్ని దోచుకోవడంతో మరింత కష్టాల్లోకి పోయింది ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి. ఒకానొక సమయంలో చంద్రబాబు నాయుడు గారు మాట కూడా లెక్కచేయకుండా యధేచ్ఛగా దోచుకోవడానికి తెగబడ్డారు టిడిపి లోని కొంతమంది నాయకులు.

"రాష్ట్రంలోని ఒక మహిళా అధికారి మీద చేయి చేసుకోవడం, ఇసుక అక్రమాలు చేయడం, పోలవరం ఇదిగో అదిగో అంటూ జాప్యం చేస్తూ వృధా ఖర్చులు చేయడం, ధర్మ పోరాటాలు అంటూ రాష్ట్ర ఖజానాన్ని లూటీ చేయడం, సింగాపుర్ జపాన్ రాజధానులు ప్లానులు మెట్రోలు అంటూ వివిధ రకాలైన అందమైన భవంతుల నిర్మాణాలతో దినపత్రికలను నింపి ప్రజలను ఆశ పెట్టి అయోమయంలోకి తోసెయ్యడం, అక్రమస్తుల కేసులో ఉన్న శేఖర్ రెడ్డిని వెనకేసుకురావడం మరియు టిటిడి లో ఆయనకు స్థానం కల్పించడం, కొన్ని నెలలు ప్రత్యేక హోదా అని మరి కొన్ని నెలలు ప్రత్యేక ప్యాకేజ్ అంటూ తీసుకొని రాష్ట్ర ప్రజలను అణచివేసే ప్రయత్నం చేసి "ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజ్ మిన్న" అంటూ ఉదరగొట్టే పేపర్

ప్రకటనలు చేసి, మరోపక్క తెలంగాణ రాష్ట్రంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి, 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధాని అయిన హైదరాబాద్ ను విడిచి వచ్చేయడం, దాదాపు తన పరిపాలన మొత్తం కాలం ఒక ఖరీదైనా నోవాటేల్ హోటల్లో ఉండి దానికి రాష్ట్ర ఖజానాన్ని ఖర్చు పెట్టడం, ప్రజల పన్నును వారి సొంత ఖర్చులకు ఉపయోగించడం, అమరావతి రాజధాని అని ప్రకటించి అక్కడ భూమిని, రైతులను కొల్లగొట్టడం, కేంద్రం మీద దండ యాత్ర అంటూ మీరంటే మీరు రాజీనామా చేయండి అని టిడిపి ysrcp ఎంపి లు పోటాపోటి మాటల తుటాలు సంధించడం, అన్నీ విధాలుగా ప్రచార ఆర్భాటాలే తప్ప అభివృద్ది ఊసే లేకపోవడం" ఇలా టిడిపి ప్రభుత్వ హయాంలో లెక్కలేనన్ని దుబారా ఖర్చులు, అధికార దుర్వినియోగం అయ్యే ఎన్నో సంఘటనలు జరిగాయి.

వీటన్నింటినీ ఎప్పుడు ఒక కంట కనిపెడుతున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు, "టిడిపి ప్రభుత్వానికిఎప్పటికప్పుడుతనవంతుబాధ్యతగా సూచనలు, నిర్ణయాలు" చేస్తుండేవారు. పవన్ కళ్యాణ్ గారు టిడిపి ప్రభుత్వానికి ఎన్ని సూచనలు చేసిన అవన్నీ బేఖాతరు చేసి, ఇంకోసారి టిడిపి ప్రభుత్వం వస్తాదో రాదో అనే విధంగా దోపిడి చేసేశారు రాష్ట్రాన్ని. టిడిపి ప్రభుత్వం విధానాలతో విసిగిపోయిన కేంద్ర బిజెపి ప్రభుత్వం సరైన నిధులు మంజూరు చేసేది కాదు. దీనికి కారణం టిడిపి ప్రభుత్వం వైఫల్యం అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరోపక్క చంద్రబాబు గారి ప్రభుత్వాన్ని ఎండగడుతూ, అరచేతిలో వైకుంఠం చూపించేలా వీలుకాని వాగ్దానాలు చేస్తూ ప్రజలను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తూ రాష్ట్రమంతా "ఓదార్పు యాత్రను" చేస్తూ, వీధి వీధినా, వాడ వాడల వాళ్ళ నాన్న గారి విగ్రహాలు పెట్టి "రాజన్న రామ రాజ్యం" మళ్ళీ నాతోనే సాధ్యం అంటూ ప్రజల్లోకి వెళ్లారు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు. ఆంధ్ర రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడమే కాదు, ఆర్థికలోటు నిరుద్యోగ సమస్యతో పాటు అన్నివిధాల నష్టపోయింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒకానొక సందర్భంలో "ఈ రాజకీయ నాయకులు ప్రభుత్వాలు సరిగ్గా పనిచేస్తే, నేను రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు. నాపాటికి నేను సినిమాలు చేసుకుంటూ బతికేవాడిని" అని చెప్పారు. కానీ ఆనాటి వాస్తవ పరిస్థితులు తొందరలోనే గ్రహించడానికి ఎక్కువ సమయం పట్టలేదు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి. రాష్ట్రానికి టిడిపి ప్రభుత్వంతో జరిగిన నష్టం చాలు అని భావించి, టిడిపి పార్టీకి దూరం జరిగారు పవన్ కళ్యాణ్ గారు. ఇది టిడిపి పార్టీకి మింగుడుపడని విషయం. ఉంటే మా పార్టీలో ఉండాలి లేక కనీసం మాతో పొత్తులో అయిన ఉండాలి లేకపోతే రాజకీయ భవిష్యత్తే ప్రశ్నర్ధకం అనుకున్నారేమో కానీ, శ్రీ పవన్ కళ్యాణ్ గారిని "వ్యక్తిత్వ హననం చేపిస్తూ నెలల తరబడి సినిమా మీడియా వారి ద్వారా తిట్టిస్తు, సమాజంలో పలుకుబడి ఉన్న వారి చేత నెలల తరబడి అన్నీ ప్రముఖ న్యూస్ చానెల్లో నిరంతర చర్చ కార్యక్రమాలు ప్రసారం చేసి, శ్రీ పవన్ కళ్యాణ్ గారి యొక్క మాతృమూర్తిని సహ తిట్టించారు. దీనికి తోడు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు తన పలుకుబడిని, YSR మరణాన్ని సానుభూతిగా మార్చుకొని, సాక్షి పత్రిక మీడియా ద్వారా నిరంతర ప్రసారాలు కొనసాగించారు. దీనికి తోడు వ్యక్తిత్వ లాభాల కోసం అర్రులు చాచే కొంతమంది టివి, సినిమా ప్రముఖులు ఒక పక్క శ్రీ పవన్ కళ్యాణ్ గారిని టార్గెట్ చేస్తూ మరోపక్క వాళ్ళు నమ్మిన (వాళ్ళకు ఉపయోగపడే) పార్టీలకు వత్తాసు పలకడం ప్రారంభించారు".

ఈ విధంగా నెలల తరబడి అధికార ప్రతిపక్షాలు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని టార్గెట్ చేస్తూ వ్యక్తిత్వ హననం తారస్థాయికి తీసుకెళ్లారు. "ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రభుత్వంలో ఉంటే అధికార పార్టీ టిడిపి లేక ప్రతిపక్షం వైఎస్ఆర్సిపి ఉండాలి కానీ ఇంకొక కొత్త పార్టీకి, కొత్త వ్యక్తికి చోటు ఉండదు ఉండకూడదు" అనేలా అప్పటి అధికార ప్రతిపక్ష పార్టీలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి విషయంలో వ్యవహరించాయి. ఇది ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి ఒక పౌరునికి విదితమే. వీలైనంత ప్రజాసేవ చేద్దామని రాజకీయాల్లోకి వచ్చిన పవన్ గారికి ఇదొక చెడు అనుభవం. ఈ అనుభవమే ఆయన్ని మరింత మొండిగా చేసింది. "ఒక మంచి పని చెయ్యడానికి ఇంతమంది అడ్డుపడుతున్నారంటే? అవినీతి అక్రమాలు రాజకీయాల్లో ఎంతల పాతుకుపోయున్నాయో" దీనిని చూస్తే అర్థమైపోతుంది.

## 2019 సార్వత్రిక ఎన్నికల ప్రయాణం:

అప్పటివరకూ అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వానికి కేవలం మిత్రపక్షంల వ్యవహరించి సూచనలు సలహాలు చేసి విసిగిపోయిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, 2019 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీతో వెళ్లకుండా, స్వతంత్రంగా పోటీ చేయాలని భావించి "జనసేన పోరాట యాత్రలను" ప్రారంభించి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో సభలను నిర్వహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెళ్ళిన ప్రతి నియోజక వర్గంలో ఎన్నో ఏళ్లుగా(దశాబ్దాలుగా) ఉండిపోయిన సమస్యలను వెలికితీస్తూ వాటిని ప్రభుత్వానికి విన్నవిస్తూ, సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషిని చేసారు. అలాంటి వాటిలో ఉద్దానం సమస్య ఒకటి. మార్చ్ 14 2019 నా జనసేన పార్టీ 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాజమండ్రిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. రాజమండ్రి సభలో, టిడిపి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, అలాగే అన్నీ సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వ పనీతీరును పరిశీలించి, తప్పులను ఎండగట్టాల్సిన ప్రతిపక్షం YSRCP ఓదార్పు యాత్ర అంటూ అసెంబ్లీ సమావేశాలు కూడా హాజరు కాకుండా విగ్రహాలు ప్రతిష్టించడంలో నిమగ్నమయ్యింది అని YSRCP ని కూడా తన విమర్శనస్త్రాలతో ప్రశ్నించారు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాజమండ్రి సభ తరువాత, రాష్ట్రంలో టిడిపికి గట్టి దేబ్బే తగిలింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఏమి ఆశించకుండా, కేవలం ప్రజాక్షేమం కోరి మద్దతు తెలిపిన శ్రీ పవన్ కళ్యాణ్ గారిని టార్గెట్ చేసుకుంది టిడిపి పార్టీ. అప్పటి ప్రతిపక్ష పార్టీ YSRCP కూడా దీనికి మినహాయింపు ఏమి కాదు. అయిన కూడా అన్ని అవమానాలను భరిస్తూ, నిందలను మోస్తూ తన పోరాటయాత్రను కొనసాగించారు పవన్ కళ్యాణ్ గారు. తనతో కలిసి వచ్చే CPI CPM లతో పొత్తు కుదుర్చుకొని 2019 లో జరిగే సార్వత్రిక ఎన్నికల రాజకీయ సంగ్రామంలో టిడిపి YSRCP పార్టీలకు ఎదురు నిలిచారు శ్రీ పవన్ కళ్యాణ్ గారు.

ఇక్కడ శ్రీ పవన్ కళ్యాణ్ గారి 2019 సార్వత్రిక ఎన్నికల ప్రస్థానం చూసుకున్నట్లయితే "సొంత న్యూస్ చానల్ లేదు, పేపర్ లేదు. కనీసం శ్రీ పవన్ కళ్యాణ్ గారి పోరాట యాత్రలు లైవ్ గా ప్రసారాలు చేయలేదు, ప్రసారం చేసే చానెళ్లను బెదిరించి, కేబుల్ చానెళ్లను బెదిరించి, కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయం కలిగించి జనసేన పోరాట యాత్ర ప్రసారలను ప్రజల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు". రెండు మూడు సార్లు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద హత్య ప్రయత్నం కూడా చేశారు. కేవలం ఆంధ్ర రాష్ట్ర న్యూస్ చానెళ్లు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని తిడుతుంటే చూపించే వార్తాలే ప్రసారం చేశారు కానీ ఆయన భావజాలంతో కూడిన జనసేన పోరాట యాత్రలు లైవ్ చూపించడం అరుదు. "ఆ విధంగా జనసేన అంటే కేవలం శ్రీ పవన్ కళ్యాణ గారే అనే ముద్రా వేసి, ఆయనను వ్యక్తిత్వ హననం చేసే వార్తలు నిరంతర ప్రసారం చేసిన న్యూస్ చానెళ్లు, అవి ప్రచురించిన న్యూస్ పేపర్లు, జనసేన పోరాట యాత్రకు సంబంధించిన వార్తలకు అస్సలు ప్రాధాన్యం లేకుండా ప్రజలలో ఒకరకమైన భావనా తీసుకొచ్చారు. జనసేన అంటే పవన్ గారే, జనసేనకు ఉనికి లేదు, పార్టీ సంస్థాగతం లేదు అని పదే పదే న్యూస్ చానల్లో వక్కాణించి చెప్పారు". ఆ విధంగా జనసేనకు ఆంధ్ర మీడియా కూడా నష్టం చేకూరేలా చేసింది. రాష్ట్రం అభివృద్ధిలోకి ముందుకు వెళ్లాలంటే, యువత ముఖ్యం అని భావించి, ఎంతోమంది సాధారణ వ్యక్తులను ఎంఎల్ఏ అభ్యర్థులను నిలబెట్టారు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. వారిని ప్రత్యేకంగా ఎన్నుకొని, వారి సామర్థ్యం నిజాయితీ పనితీరు గమనించక పార్టీలోకి ఆహ్వానించారు.

"జనసేనకు నీతి నిజాయితీతో కూడిన నాయకులు ఉన్నారు అలాగే నీతి నిజాయితీగా నమ్మి వోటు వేసే లక్షలాది ఓటర్లు ఉన్నారు. కానీ నిజాన్ని నిజంగా, అబద్దాన్ని అబద్ధంగా చూపించే న్యూస్ చానల్ ఏదైనా ఉందా రాష్ట్రంలో? అలాగే నిజాన్ని నిజంగా రాసే దినపత్రిక ఏదైనా ఉందా?" ఒక వార్తను పదే పదే ప్రసారం చేస్తే, తప్పొప్పులతో సంబంధం లేకుండా కొన్ని రోజుల్లోనే అది నిజం అని నమ్మే మనలాంటి సామాన్య ప్రజలు నెలల తరబడి ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని హననం చేస్తుంటే అది తప్పు అని తిరగబడిన, కనీసం మద్దతు తెలిపిన సందర్భాలు ఉన్నాయా?(కొంతమందిని మినహాయించి). వేరే చానల్ మార్చినంత సులభం కాదు మార్పు రావాలంటే...! ముందు మనం ప్రజలు మారాలి, తరువాతే ఏదైనా సాధ్యం. 2019 సార్వత్రిక ఎన్నికల ఓటమి తరువాత, చాలామంది చాలా సలహాలు చేశారు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి. కొంతమంది టిడిపితో కలిసిపో అంటే మరికొంతమంది ఇంకా ఆ పార్టీ ఉందా? అని హేళన చేశారు. "ఒక ఇంటిలో నలుగురిని ఒకే తాటిపైకి తెచ్చి, కుటుంబాన్ని ముందుకు నడిపించాలంటే ఎంత కష్టమో ఆ ఇంటి పెద్దకే తెలుసు. అలాంటిది ఒక పార్టీ పెట్టి, దశాబ్దాలుగా పాతుకుపోయి ఉన్న అవినీతి అక్రమార్కులను ఎదుర్కొని, మరోపక్క నుండి సొంత సినిమా పరిశ్రమ వారే చేసే వెకిల చేష్టలను భరిస్తూ, ఇంకోపక్క వ్యక్తిత్వ హననానికి తెగబడి దాడులు చేస్తున్న న్యూస్ చానెళ్ళను దినపత్రికలను ఎదుర్కుంటూ, సొంత పార్టీలోనే వేరే పార్టీకి పని చేసేవారిని గుర్తించి వారిని వేరేస్తూ, ప్రజల్లోకి వెళ్ళి తన నిజాయితిని నిరూపించుకుంటూ, వారిని తన ఓటర్లుగా ప్రభావితం అయ్యేలా మార్చుకోవడం" ఎంత కష్టమో ఒకసారి ఆలోచించండి.

శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పదవి కావాలంటే, 2014 లోనే పొందేవాడు. ఒక నిజయితీ గల వ్యక్తి అని పార్టీలోకి చేర్చుకొని, అతను ఎంఎల్ఏ అయ్యేందుకు కష్టపడి అన్నీ విధాలా చేసిన, ఇప్పుడు ఆయన ఏ పార్టీలో ఉన్నాడో? ఎవరికి ఊడిగం చేస్తున్నాడో? ఆలోచించండి. ప్రస్తుత కాలంలో ఒక నిజయితీ గల వ్యక్తిని సంపాదించడం అంతా సులభం కాదు. అలా అని నిజయితీ గల వ్యక్తుల కోసం ఎన్ని రోజులు, ఎన్ని సంవత్సరాలు చూడాలి అంటే? మనమే అలాంటి వ్యక్తులను తయారు చేసుకోవాలి. మనలో నుండే అలాంటి వ్యక్తులు రావాలి. మనమే అలాంటి వ్యక్తులుగా మారాలి. 2019 ఎన్నికల ఓటమి తరువాత వివిధ జిల్లా నాయకులతో, నియోకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థులతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపి, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ క్యాడర్ నిజయితీతో కూడిన వ్యక్తులతో బలపడేలా నిరంతరం శ్రమిస్తున్నారు.

ఒకపక్క పార్టీని నడపడానికి ఆర్థిక తోడ్పాటుకు కొత్త సినిమాలు అంగీకరించి, మరో పక్క రాజకీయాలను సమన్వయం చేస్తున్నారు. పార్టీ మీటింగులను జరుపుతున్నారు. ప్రస్తుత కరోన కాలంలో నేరుగా నియోజక వర్గానికి వెళ్ళి పార్టీ క్యాడర్ ను మరింత బలోపేతం చేసే దిశగా ఏర్పాటు చేయలేరు. దీనిలో భాగంగానే మొదట క్రియాశీలక కార్యకర్తల నమోదు కార్యక్రమం ప్రారంభించారు. దీని గురించి ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ ముఖ్యమైన నాయకులతో అందుబాటులో ఉన్నాడు. ఇది పార్టీని బలోపేతం చేసే దిశగా వేసిన తొలి అడుగే. గ్రామస్థాయి నుండి మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి, జిల్లా స్థాయి వరకు ఇలాంటి కార్యక్రమాన్ని విస్తృతంగా ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయాలి. జనసేనాని కూడా కార్యకర్తలను, నియోజకవర్గ మండల స్థాయి లీడర్లను విరివిగా కలవాలి. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి నిరంతరం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు చేయాలి. కరోన ప్రభావం తగ్గక, జనసేనాని దశలవారిగా మీటింగ్లు జరుపుతూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలుస్తుంది.

కరోన కాలంలో జనసేన పార్టీ చేసినన్ని సేవ కార్యక్రమాలు అధికార ప్రతిపక్షంతో సహ ఎవరు చేయలేదంటే అతిశయోక్తి కాదు. 750+ వరకు ఆక్సిజన్ సిలిండర్లు పంచడం, చాలాచోట్ల అన్నదానం చేయడం, మరికొన్ని చోట్ల రోడ్లు వేయడం, ఇంకొన్ని చోట్ల కరోన బాధితులకు ఆర్థిక సాయం చేయడం, వైద్య పరంగా తోడుండము, కరోన కాలంలో గల్ఫ్ దేశాలలో ఇబ్బంది పడుతూ ఇంటికి వెళ్లలేక, అక్కడ పనిలేక ఇబ్బంది పడుతున్న తెలుగు రాష్ట్రాల వారిని, NRI జనసైనికులు తమ సొంత డబ్బులతో వారిని ఇండియా పంపించే ప్రయత్నం చేశారు.

ఇలా గొప్ప గొప్ప సేవ కార్యక్రమాల్లో జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి నుండి, సామాన్య జనసైనికుని వరకు తమ పరిధి మేరకు ఏదో ఒక విధంగా సాయపడారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి గెలవడం ముఖ్యం కాదు, అది ఎలా గెలిచామన్నదే ముఖ్యం. ఆ గెలుపు ధర్మంతో ముడిపడి ఉండాలి. ఎన్నికలకు ముందు డబ్బు పెట్టి ఓటర్లను కొంటె గెలవలేమా అంటే? గెలవగలము. కానీ నిజమైన అది గెలుపు కాదు. దానికంటే నిజాయితీగ వచ్చే ఓటమే ఎన్నో రేట్లు మేలు. అది నమ్మిన వారు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. మరి ఇన్ని ఆలోచించే శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, నమ్మిన మనమే ఆయన మీద ఒత్తిడి తెస్తే? మన అభిప్రాయాలూ ఆయన మీద రుద్దాలని ప్రయత్నిస్తే?

"2019 సార్వత్రిక ఎన్నికల ముందు మనలో ఒక సోదరుడు చెప్పు, మా ఇంట్లో మా అమ్మ నాన్న ఎప్పటినుంచో టిడిపికి ఓటు వేస్తారు. కానీ ఈసారి అమ్మను జనసేనకు ఓటు వెయ్యడానికి ఒప్పించాను కానీ నాన్నను ఒప్పించలేకపోయాను, ఎందుకంటే ఆయన గెలిచిన ఓడిన ఎప్పటినుండో టిడిపికి ఓటు వేస్తున్నారు" అని అన్నారు. మన ఇంట్లోమాన నాన్న గారి ఓటే మన జనసేనకు వేపించలేనప్పుడు? మనం శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాలు తప్పుపట్టి, ఆయన మీద ఒత్తిడి తెచ్చేలా ప్రవర్తించొచ్చా? ఆలోచించండి మిత్రులారా. ఇలా ఒక సోదరుడి ఇంట్లోనే కాదు, చాలామంది ఇళ్ళల్లో ఇదే. ఒకరేమో మా ఇంట్లో మా పెదనాన్న గారు తప్ప మిగతా ఓట్లు జనసేనకు, ఇంకొకరేమో మా తాతయ్య ఓటు తప్ప మిగతా ఓట్లు అన్నీ జనసేనకు ఇలా. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చాలా దూరదృష్టి కలిగిన వారు. ఒకవేళ బహుశా కొన్నిసార్లు వెనక అడుగులు వేసినట్లు కనపడతారు కానీ అది కేవలం ప్రజ ప్రయోజనాల కోసం మరియు మన క్షేమం కొరకే అయ్యుంటుంది కానీ మరొకటి అయ్యుండదు.

**బిజేపిత పొత్తు మరియు GHMC ఎన్నికలు:**

ముందుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు బిజేపీ తో పొత్తు పెట్టుకోవడానికి ప్రధాన కారణం "రాష్ట్రంలోని YSRCP ప్రభుత్వం యొక్క ఆగడాలను, అన్యాయాలను కొంతమేర అయిన వరకు కోర్టు తిరస్కరించాయి. వీటిలో ఏదైనా ఒకదానిని టిడిపి తరపున గెలిచిన అభ్యర్థులు అడ్డుకునే ప్రయత్నం చేశారా? ధర్నాలు చేశారా? ఒక్క అమరావతి విషయం తప్ప. అడ్డుకోవడానికి". దానికి ప్రత్యామ్నాయంగా ఇంకా ఏ పార్టీ లేదు. టిడిపి పార్టీ ఉన్నా లేనట్లే ఉంటుంది. ఇక కాంగ్రెస్ అస్సలుకే లేదు. ఎలాగూ కేంద్రంలో ఉండే బిజేపితో పవన్ గారికి సత్సంబంధాలు ఉన్నాయి. కావున ముందుగా ఆంధ్ర ప్రజల క్షేమాలను దృష్టిలో పెట్టుకొని బిజేపి పొత్తు పెట్టుకున్నారు. "ఇక్కడ శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న నిర్ణయం అభినందించదగ్గది. గెలిచిన వారే ప్రజలను పట్టించుకొని పక్షంలో, గెలిచిన ఓడిన ప్రజల పక్షనే నిలుస్తాను, వారి సమస్యలకై పోరాడతాను అని భావించి బిజేపితో పొత్తు కుదుర్చుకున్నారు". అందుకే శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అర్థం చేసుకోవాలంటే ఓపికతో పాటు, ఆయన భావజాలం కూడా అర్థమై ఉండాలి. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే రంగుల కార్యక్రమం, సన్యాసుల పుట్టినరోజుల వేడుకుల కార్యక్రమం, ఆలయాల ఆస్తుల వేలం, రాజధానుల విషయం, తెలుగు మాధ్యమం తీసెయ్యాలనే ప్రణాళిక లాంటి పదుల సంఖ్యాల్లో (రమారమి 150) జీవోల వరకు కోర్టు తిరస్కరించాయి. వీటిలో ఏదైనా ఒకదానిని టిడిపి తరపున గెలిచిన అభ్యర్థులు అడ్డుకునే ప్రయత్నం చేశారా? ధర్నాలు చేశారా? ఒక్క అమరావతి విషయం తప్ప.

ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో కోర్టు పరిపాలన జరుగుతుందని చెప్పొచ్చు. ఒకవేళ కోర్టు అడ్డులేకుంటే, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచ్చలవిడిగా జీవోలు విడుదల చేసుకొని రాష్ట్రాన్ని ఆసాంతం దివాల తీయించేది. మరి ఇలాంటి పరిస్థితుల్లో "నా జనసేన పార్టీ నుండి ప్రశ్నించడానికి అడగడానికి చట్ట సభల్లో ఎవరు లేరు కదా? (ఉన్న ఒక ఎంఎల్ఏ అనధికారంగా ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారు) అని భావించి గమ్మునా ఉండొచ్చు. కానీ, ఇది శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్వభావం కాదు. గెలుపు ఓటములు తరువాత, ముందు నా ప్రజల క్షేమమే అని భావించి పొత్తు కుదుర్చుకున్నారు. దానిలో భాగంగానే రాష్ట్రంలో జరిగే అనేక అక్రమాలను డిల్లీలోని పెద్దలకు చేరవేస్తూ ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆగడాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒకటి ఏదైనా అంగీకరించారంటే/ఒప్పుకున్నారంటే, దానికి నూటికి నూరు శాతం తన శాయశక్తుల కొద్ది మాటకు కట్టుబడుతారు. పొత్తులో భాగంగానే బిజేపి నాయకులతో సాన్నిహిత్యం కావచ్చు, చర్చలు కావచ్చు, బిజేపి వారి ట్వీట్లు రీ-ట్వీట్లు చేయడం కావొచ్చు... ఇలా ఏదైనా సంపూర్ణంగా చేస్తారు. కానీ ఆయన ప్రతి అడుగు దూరదృష్టితోనే వేస్తారు, ప్రజల క్షేమం కోసమే ఆలోచిస్తారు. దీనికి గెలుపోటములు ఆలోచించారు. GHMC ఎన్నికల దృష్టిలో ముందునుండి పోటీ చేస్తాము అని చెప్పి చివరకు బిజేపికి మా సంపూర్ణ మద్దతు అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పినప్పుడు నేను కూడా ఒక జనసైనికుడిగా ఒకింత బాధపడ్డాను. ఎందుకంటే, అభ్యర్థులను ప్రకటిస్తా అని చెప్పి చివరికి మేము ఎలక్షన్లో పాల్గొనడం లేదు, అని చెప్పినప్పుడు. ఇక్కడ బిజేపికి మద్దతు ఇస్తున్నారు అని ఎవరు బాధపడలేదు కానీ, అది చివరి నిముషం వరకు అలా చేయకుండా ఉంటే బాగుండు అని చాలామంది జనసైనికుల అభిప్రాయం.

జనసేన మరియు బిజేపి విడివిడిగ పోటీ చేస్తే ఓట్లు చీలతాయి తద్వారా అధికార పార్టీ అయిన TRS పార్టీకి లాభం చేకూరుతుంది. తెలంగాణ రాజకీయాల దృష్ట్యా జనసేన-బిజేపి కలిసి ఒక్కరిగా GHMC ఎన్నికల్లో పోటీ చేయడం మంచి నిర్ణయం. అలాగే జనసేన తరపున పోటీ చేయాలనుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగ కలిసి వారికి వాస్తవ పరిస్థితులను తెలపడం కూడా అంతే ముఖ్యం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన పూర్తి మద్దతును బిజేపికి ప్రకటించడం ఆహ్వానించదగ్గ విషయం కానీ ఇది జనసేన అభ్యర్థులను ఎన్నుకోక ముందు ప్రకటించుంటే బాగుండేది అని కొంతమంది జనసైనికుల అభిప్రాయం. అంతిమంగా జనసేనాని నిర్ణయం దూరదృష్టి కలదు మరియు ఆయన ఆశయాలు ఎప్పుడు ప్రస్తుతం కొరకే కాదు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు చేస్తారు. ఇది ప్రతి జనసైనికుడు గుర్తించాల్సిన విషయం. ఎప్పటిలాగే శ్రీ పవన్ కళ్యాణ్ గారి యందు నమ్మకముంచి ముందుకు కదలండి, ఆయన నిర్ణయాలను గౌరవించండి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు దూరదృష్టితో ఆలోచిస్తారు. ఆయన నిర్ణయాలు పరిశీలించి అర్థం చేసుకుంటే మనకు అవగతమౌతుంది. స్వల్ప ప్రయోజనలకు ఆశపడే వ్యక్తి కాదు. ఎప్పుడు దూరదృష్టితో గల ప్రయోజనాలను ఆలోచించి, అవి ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో అని నిరంతరం పరితపించే వ్యక్తి. ఆయన మనకు ఒక అడుగు వెనక వేసినట్లు కనిపించిన, అది దీర్ఘకాలిక ప్రయోజనాలు కొరకే. మనల్ని ఎప్పుడు ఓడనివ్వరు. ఆయన ఆశయాల్లో సాధనంగా మారుదాం. మార్పు మనలోనే మనతోనే మనమే అయ్యేలా ముందుకు వెళ్దాం.

By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_India


జనసేన

జై జనసేన

**ఒక ఓటమి... విలువలను, సిద్ధాంతాలను, నీతి, నిజాయితీని ఆపలేదని నిరూపించిన జనసేనకు నేటికి ఏడు వసంతాలు.**

మార్పు కోసం అడుగు ముందుకేసి, నిరంతరం ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న " జనసేన పార్టీ " 7 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జనసేనానికి, జనస్వరం పాఠకులకు, క్షేత్ర స్థాయిలో ఒత్తిళ్ళకు బెదరక పోరాడుతున్న వీరోచిత జనసైనికులకు, జనసేన నాయకులకు, పార్టీ భావాలను ప్రజలకు చేరువ అయ్యేలా శ్రమిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కు, నిరంతరం పార్టీకి అండగా ఉండే వీరమహిళలకు మా శుభాకాంక్షలు...

– జనస్వరం న్యూస్

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

